www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్
అను నిత్యం...ప్రజా పక్షం...
తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

బుధవారం 10, జులై 2024 పేజీలు: 04



# నీటి పైప్‌లైన్ లేదు..
# సైడ్ డ్రైనేజీ లేదు..
# సీసీ రోడ్డు లేదు..

తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 09:

**పట్టణ కేంద్రంలో దినదినాభివృద్ధి** అభివృద్ధి చెందుతున్న తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలో బీరప్ప నగర్ లోని నలంద స్కూల్ వెనక బజారు,శ్రీ రామ్ నగర్ బజార్లో నీటి పైప్ లైన్, సైడ్ డ్రైనేజీ సీసీ రోడ్డు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు మున్సిపల్ అధికారులకు ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకున్నప్పటికీ పట్టించుకునే నాథుడు లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత సంవత్సరం నవంబర్ లో రోడ్డు, సైడ్ డ్రైనేజీ, నీటి పైప్ లైన్ నిర్మిస్తామని చెప్పి నీటి పైప్ లైన్ డ్రైనేజీ లైన్ మిగతా 2లో..



# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి..

- త్వరలో మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలకు ప్రోత్సాహం
- ములుగు జిల్లా కలెక్టరేట్‌లో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభించిన రాష్ట్ర మంత్రి సీతక్క

ములుగు, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతేక ప్రతినిధి)-జూలై 9:

**గ్రామీణ మహిళలను** పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు కావాల్సిన ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందిస్తుందని రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. మంగళవారం ములుగు జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణంలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్‌ను మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్‌లతో కలిసి మంత్రి సీతక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ములుగు జిల్లాలో నాలుగు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు ఏర్పాటు చేయనున్నామని పేర్కొన్నారు. మిగతా 2లో..



# శ్రీనివాస గౌడ్‌కు ఘన సన్మానం

## సీనియారిటీకి దక్కిన గౌరవం

- 20ఏళ్ల తర్వాత మరోసారి శ్రీనివాస్ గౌడ్‌కు అవకాశం
- త్వరలోనే మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతల స్వీకరణ



వనపర్తి ప్రతినిధి నేటి ఫోకస్ న్యూస్ (జి. శ్రీనివాస యాదవ్ జగత్ పల్లి)

**సుదీర్ఘ రాజకీయ అనుభవం** ఉండి అందరిలో కలిసిపోయే నెమ్మదస్తుడిగా, సౌమ్యుడిగా ముద్ర పడిన శ్రీనివాస్ గౌడ్‌కు నాలుగు రోజుల క్రితం ప్రభుత్వం మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నియమించడంతో ఆయనపై ప్రశంసల వెల్లువ కొనసాగుతోంది. ఇందులో భాగంగానే మంగళవారం పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. మార్కెట్ కమిటీ చైర్మన్ ఎంపికలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి చొరవ చూపడంతో పాటు ఆయన పేరును ప్రతిపాదించడంతో రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. అయితే క్యాబినెట్ హోదా కలిగిన చిన్నారెడ్డి పరిశీలనకు కూడా ఆయన మిగతా 2లో..



## శ్రీనివాస గౌడ్‌కు ఘన సన్మానం

(మొదటిపేజీ తరువాయి..)

పేరును పంపగా ఒకే పార్టీని నమ్ముకుని సిన్సియర్ రాజకీయాలు చేసిన శ్రీనివాస గౌడ్ ను ఎంపిక చేయడం లో తాను ఎలాంటి ఆక్షేపణ చేయనని శ్రీనివాస గౌడ్ ఎంపిక సరైందేనని సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిసింది. దీంతో శ్రీనివాస్ గౌడ్ నియామకం పునః పరిశీలన లేకుండా సునాయాసంగా జరిగిపోయింది. ఇదిలా ఉండగా శ్రీనివాస గౌడ్ మాస్ లీడర్‌గా పేరుపొంది ఆపత్కాలంలో, అనారోగ్య సమయంలో, శుభకార్యాల సమయంలో తన వంతుగా నిరుపేదలకు సాయం అందిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలోనే తాను చేసిన సాయాన్ని కుడి చేతితో ఇచ్చింది ఎడమ చేతికి తెలియకుండా తన సన్నిహితులకు సైతం సమాచారం ఇవ్వకుండా పబ్లిసిటీకి ఆమడ దూరం లో ఉండే ఆయనకు పదవి దక్కడం పట్ల హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి. శ్రీనివాస్ గౌడ్ క్రమశిక్షణను గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు పూర్తికాక ముందే ఆయనకు మార్కెట్ చైర్మన్ పీఠం అప్పగించడమే ప్రథమంగా మారింది. శ్రీనివాస్ గౌడ్ అధికార పార్టీలోనే కాకుండా ప్రతిపక్ష పార్టీలోనూ సానుకూలత వ్యక్తమవుతోంది. ఆయనకు బాధ్యతాయుతమైన పదవి కట్టబెట్టడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి వర్గంలో ఇకనుంచి సమన్వయమే తప్ప గ్రూపులు ఉండవని కొందరు చర్చించుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు విజయచందర్, సమన్వయకర్త లక్కాకుల సతీష్ కుమార్, ప్రముఖ వ్యాపారవేత్త ఎస్ ఎల్ ఎన్ రమేష్, అంగడి నరేందర్, జర్నలిస్ట్ శ్రీనివాస యాదవ్ లతోపాటు ఆయన శ్రేయోభిలాషులు చంద్రపాల్ రెడ్డి, యాపర్ల రామ్ రెడ్డి, గోనూరు రాజు ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 40 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా ఒకే పార్టీని నమ్ముకుని శ్రీనివాస్ గౌడ్ సిన్సియర్ రాజకీయాలు చేశారని ఆయనలాంటి రాజకీయ స్ఫూర్తి కొత్తగా రాజకీయ రంగ ప్రవేశం చేసే యువతరం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నరేందర్ గౌడ్, వినోద్ గౌడ్, ఏర్పుల రవి యాదవ్, ఖాజా బాబా, మాజీ జెడ్పిటిసి బస్తీ రామ్, ఆర్యవైశ్య సంఘం నేత బాదం వెంకటేష్, ఆరిఫ్ పాల్గొన్నారు.

## నీటి పైప్ లైన్ లేదు..
## సైడ్ డ్రైనేజీ లేదు.. సీసీ రోడ్డు లేదు..

(మొదటిపేజీ తరువాయి..)

వెయ్యకుండా నిర్లక్ష్యంగా కంకర పోసి ఇప్పటివరకు పనులు చేపట్టకుండా కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నారు. దీంతో కంకర రోడ్డుపై వాహనాలు దారులు, కాలనీవాసులు నడవడం ఇబ్బంది ఉంది.. నీటి పైప్ లైన్ డ్రైనేజీ లేక ఇబ్బందిగా మారడంతో పలువురు ఇబ్బంది పడినట్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.నీటి పైప్ లైన్ డ్రైనేజీ, రోడ్డు పనులు చేపట్టాలని పలుమార్లు మున్సిపల్ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరగా నిధులు సాంక్షన్ అయినప్పటికీ పట్టించుకోవడం లేదన్నారు. ప్రస్తుత వర్షాకాలలో సమస్య మరింత తీవ్రంగా ఉంటుందని, ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి స్పందించి, కాలనీలను పరిశీలించి సమస్యలు పరిష్కరించాలని కాలనీ వాసులు కోరుతున్నారు.







# మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

**మహిళా ఉపాధికి రూ.20వేల కోట్ల రుణం..**

రాష్ట్రంలో ఉన్న మహిళలకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ఈ సంవత్సరం 20 వేల కోట్ల రూపాయలు రుణాలు బ్యాంక్ లింకేజీ ద్వారా అందిస్తామని, రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాలలో ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ లను ప్రారంభిస్తామని చెప్పారు. నూతన ఆహార పదార్థాలతో క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. 60 లక్షల పాఠశాలల యూనిఫామ్ లను మహిళా సంఘాల ద్వారా కుట్టించామని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్ లలో ఆహారం అమ్మ చేతి వంటల ఉండాలని , నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని పేర్కొన్నారు. మహిళా శక్తి క్యాంటీన్లు దేశానికే ఒక బ్రాండ్ గా నిలవాలని , స్థానిక వనరులు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళా శక్తి బిజినెస్ మోడల్స్ ను త్వరలోనే రూపొందిస్తామని , రానున్న ఐదు సంవత్సరాలలో మహిళా సంఘాలకు బ్యాంకు రుణాలు అందించడంతో పాటు మీసేవ, పౌల్ట్రీ, డైరీ వ్యాపారాలు, క్యాంటీన్ల ఏర్పాటు కు అన్ని రకాల ప్రోత్సాహకాలు ప్రభుత్వం అందించడంతో పాటు వడ్డీ లేని రుణ సౌకర్యాన్ని కూడా ప్రభుత్వం కల్పిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పి. శ్రీజ, మహేందర్ జి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ కుమార్, జిల్లా అధికారులు, ప్రియదర్శిని మహిళా పొదుపు సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.





## ఆశ్రమ పాఠశాలలో చేరిన బాల కార్మికుడు

- ఐటిడిఏ పిఓ చొరవతో విముక్తి
- అన్ని వసతులు కల్పిస్తామన్న పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యు మల్లేష్
- బాల కార్మికుని గుర్తించిన అంగన్వాడి కార్యకర్త

అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్ జూలై 9:

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలోని పెద్దకొత్తపల్లి మండలం కొత్త యాపట్ల గ్రామానికి చెందిన నిమ్మల లింగస్వామి తండ్రి నరసింహ అనే విద్యార్థిని అదే గ్రామానికి చెందిన కురువ పాండు గత రెండు నెలల నుండి మేకల కాపరిగా జీతము కుదుర్చుకోవడం జరిగినది దానిని గమనించిన అంగన్వాడీ కార్యకర్త సంబంధిత అధికారులకు సమాచారం ఇవ్వడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు ఐటీడీఏ పిఓ రోహిత్ దోపిడీ సూచనల మేరకు గిరిజన సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి కమలాకర్ రెడ్డి సహా సహకారాలతో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డీఈవో పాత్లావత్ శంకర్, ప్రధానోపాధ్యాయులు బయన్న ఇద్దరు కలిసి మేకల కాపరిక పెట్టుకున్న కరువ పాండు నుంచి నిమ్మల లింగస్వామి అనే బాల కార్మికుడు విద్యార్థికి విముక్తి చేయించి తమ వెంటనే తీసుకువచ్చి అచ్చంపేట నియోజకవర్గం లోని గిరిజన సంక్షేమ శాఖకు చెందిన ఆశ్రమ పాఠశాలలో విద్యార్థికి చేర్పించి విద్యార్థికి కావలసిన వసతులను ఏర్పాటు చేయడం జరిగినది. చేరిన వెంటనే విద్యార్థికి రెండు జడల బట్టలు మరియు పాఠ్యపుస్తకాలను, నోట్బుక్సులను, మరియు కార్పేడ్ తో పాటు రెండు జతల స్పోర్ట్ డ్రస్సు మరియు, నైట్ డ్రెస్సులను తదితర వసతులను కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏటిడిఓ యాదమ్మ ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉడుతనూరి మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.



## ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచి మొదటిసారిగా ములుగుకు విచ్చేసిన పోరిక బలరాం నాయక్‌ని ఘనంగా సన్మానించిన మంత్రి సీతక్క

ములుగు, (నేటి ఫోకస్ న్యూస్)-జులై 9:

ఈరోజు ఎంపీగా భారీ మెజార్టీతో గెలిచి మొదటి సారిగా ములుగు విచ్చేసిన పోరిక బలరాం నాయక్ గారిని ములుగు మండలం లోని ఇంచేర్ల ఎంఆర్ గార్డెన్ లో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ గారి ఆధ్వర్యములో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి వర్యులు సీతక్క గారు పాల్గొని పోరిక బలరాం నాయక్ గారిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.





## శైక్షణిక్ ప్రముఖ సాయి చంద్రశేఖర్
# గుప్తా పదవీ విరమణ

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్)-చారకొండ వెంకటేష్, జూలై 9:**

అచ్చంపేట పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాలలో మంగళవారం పాలమూరు విభాగ్ శైక్షణిక్ ప్రముఖ్ తాయి చంద్రశేఖర్ గుప్తా పదవి విరమణ సన్మాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల సమితి అధ్యక్షుడు డాక్టర్ బంధం బాల్ నారాయణ ముఖ్యఅతిథిగా హాజరైనాడు. ఈ సందర్భంగా బాల్ నారాయణ మాట్లాడుతూ.. చంద్రశేఖర్ గుప్తా సరస్వతీ విద్యాపీఠం ద్వారా శిశు మందిరాలకు శైక్షణిక్ ప్రముఖ్ గా ఎన్నో సేవలు చేశారన్నరు. ఆయన ఎప్పుడు సమాజంలో ధర్మం కోసం, విద్యార్థులలో నైతిక, ఆధ్యాత్మిక, విలువలు, దేశభక్తి పెంపొందించే విధంగా, ఆచార్యులలో అంకిత భావంతో పనిచేసే విధంగా నిబద్ధతతో పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ తాయి చంద్ర శేఖర్ గుప్తా ప్రబంధకారిణి మరియు సమితి సభ్యులు, ఆచార్య బృందం ఘనంగా శాలువా,జ్ఞాపికతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల సుధాకరయ్య, కట్టా ప్రభాకర్ రెడ్డి, కేతేపల్లి వెంకటేష్, కంచెర్ల ఆనంద్ కుమార్, కోట భాస్కర్, ఆచార్య బృందం ఇందిరమ్మ, క్రాంతి కుమార్, లావణ్య, స్వప్న, ఉదయ కుమారి, మాధవి, సరిత, గౌసియా పాల్గొన్నారు.



# రైతులకు మొక్కజొన్న పంటలపై అవగాహన

◆ **వ్యవసాయ అధికారి నాగర్జున రెడ్డి**

**ఉమ్మడి మహబూబ్నగర్ ప్రతినిధి, (నేటి ఫోకస్ న్యూస్) చారకొండ వెంకటేష్, జూలై 9:**

లింగాల మండలం కొత్త కుంటపల్లి గ్రామంలో రైతులకు మొక్కజొన్న పంటల పై వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి సంపూర్ణంగా అవగాహన కల్పించారు. మంగళవారం కొత్త కుంటపల్లి గ్రామంలో మొక్కజొన్న పంటలను ఏవో పరిశీలించడం జరిగింది. రైతులు విచక్షణ రహితంగా ఎరువులు వాడుతున్నారని తెలిపారు. మొక్కజొన్న పంటకు ఒక ఎకరాకు 30 రోజుల దశలో ఒక బస్తా ఉపయోగించాలన్నారు. 45 రోజులకు గాను మరో బస్తా వాడాలని తెలిపారు. అధిక దిగుబడి రావాలని ఆశతో రైతులు తెలిసి తెలియక మందులను ఎక్కువ వాడుతున్నారని అన్నారు. వ్యవసాయ పంటలపై రైతులకు ఏమన్నా అనుమానం ఉన్నట్లయితే తక్షణమే వ్యవసాయ అధికారులను అడిగి సలహాలు సూచనలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. సిఫార్సు చేసిన మోతాదులోనే మందులను పిచికారి చేయాలన్నారు. ఎక్కువ మొత్తం లో యూరియా వాడక వలన పంట పెరిగి చీడ పీడలు ఆశించి నష్టపరిచే అవకాశం ఉందన్నారు. ప్రతి ఒక్క రైతు వ్యవసాయ అధికారుల సలహాలు సూచనలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.





## అన్న నగర్‌లో ఘనంగా శ్రీ రేణుక ఎల్లమ్మ
# కళ్యాణ మహోత్సవం
## బల్కంపేట ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ గణేష్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 09:**

శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి కరుణ కటాక్షాలు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని, కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీ గణేష్ కోరారు. మంగళవారం నాడు నియోజకవర్గంలోని అన్నానగర్ గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నానగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణ మహోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రేపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి కరుణా కటాక్షాలుతో కంటోన్మెంట్ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిపై అమ్మవారి అనుగ్రహం ఉండాలని శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సెక్రెటరీ రాజేష్ యాదవ్, శ్రీశైలం గౌడ్,నరసింహులు గౌడ్, రాజు గౌడ్, కుమార్ గౌడ్, సతీష్ గౌడ్, అన్నా నగర్ మురళి, నాగరాజు, తోకల కుమార్, ఆలయ కమిటీ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో పలు కాలేజీలు, స్కూళ్లు, బస్టాండ్ ఏరియాను
# తనిఖీ చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్

**కేసముద్రం, (నేటి ఫోకస్ న్యూస్)-జూలై 9:**



ఈరోజు కేసముద్రం మండల కేంద్రంలో గవర్నమెంట్ హైస్కూల్లో అలాగే కాలేజీను మరియు బస్టాండ్ ఏరియాను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించి సుడిగాలి పర్యటన నిర్వహించిన మహబూబాబాద్ శాసనసభ్యులు శ్రీ డాక్టర్ భూక్య మురళి నాయక్ మొదటగా హైస్కూల్లో పలు తరగతి గదులను తిరుగుతూ విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ఎలాంటి సమస్యలున్న గాని వాటిని తక్షణమే పరిష్కరిస్తానని అలాగే స్కూల్లో ఉన్నటువంటి అరికట్టేందుకు శాస్త్ర పరిష్కారంగా చుట్టూ మరమ్మత్తులను చేపట్టి త్వరగా పనులు ప్రారంభిస్తానని విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి బాగా చదువుకొని వారి యొక్క జీవిత లక్ష్యాలను చేరుకోవాలని ఎలాంటి చెడు వ్యసనాలకు పోకుండా విద్యార్థులు గురువులు చెప్పే మార్గంలో నడవాలని వారికి దిశనిర్దేశించారు, కాలేజీలో పర్యవేక్షించారు. బస్టాండ్ ఏరియాను పర్యటించి త్వరగా ఈ యొక్క చిన్న చిన్న పనులను ప్రారంభిస్తామని అలాగే టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఇక్కడున్నటువంటి బస్టాండ్ ను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రయాణికులకు ఉపయోగపడకుండా చేశారని ధ్వజమెత్తారు టిఆర్ఎస్ నాయకులకు ఏ పనిలో కూడా చిత్తశుద్ధి లేకుండా కమిషన్లకు మాత్రమే కక్కృతి పడి వారి యొక్క పాలనను కొనసాగించారని అలాగే ఈ యొక్క కేసముద్రం మండలం ను మోడల్గా తీర్చిదిద్దడానికి రూపకల్పన సిద్ధం చేశామని రానున్న రోజుల్లో ఈ యొక్క కేసముద్రం మండల కేంద్రాన్ని అద్దం లా తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల నాయకులు అలాగే జిల్లా నాయకులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన నాయకులు వివిధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# రాత్రి వేళలో వాహనాలను ఆకస్మిక తనిఖీ చేసిన మల్కాజ్గిరి ఏసీపీ చక్రపాణి, ఉప్పల్ సీఐ ఎలక్షన్ రెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్, ఉప్పల్:**

మల్కాజ్గిరి ఏసిపి చక్రపాణి, ఉప్పల్ సిఐ ఎలక్షన్ రెడ్డి ఆధ్వర్యంలో రాత్రి 9 గంటల నుండి 12 గంటల వరకు ఉప్పల్, రామంతపూర్, భగయత్ లలో అర్ధరాత్రి వరకు వాహనాల తనిఖీ తో పాటు పెట్రోలింగ్ నిర్వహించారు ఇక నుండి ఎలాంటి అనుమతులు లేకుండా అర్ధరాత్రి వరకు షాపులు, హోటల్, నడపవద్దని వారు హెచ్చరించారు, ఒకవేళ ఎవరైనా అర్ధరాత్రి వరకు సమయ పాలన పాటించనటువంటి షాపులు హోటల్ నడిపించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు అర్ధరాత్రి వేళలో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు రోడ్డుపై తిరిగిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని వారు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.





# బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు ఇల్లు కట్టిస్తే.. కాంగ్రెస్ పాలనలో గరీబోళ్ల ఇల్లు కూల్చేస్తున్నారు

- పార్టీ మారలేదనే కక్ష్యతోనే అమాయకుల ఇండ్ల కూల్చివేతలు..
- కాంగ్రెస్ పాలనలో ప్రజల ఆస్తులు ధ్వంసం- విచ్చిన్న శక్తులు చేస్తున్న కుట్రలను అడ్డుకుని ప్రజలకు దగా ఉంటాం
- బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీకప్పుకోగానే తప్పులు కనిపిస్తున్నాయా?
- కాంగ్రెస్ కార్పొరేటర్లను ప్రశ్నించిన బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు

**నేటి ఫోకస్ న్యూస్, మేడిపల్లి:**

పార్టీ మారలేదని మాపై కోపంతో పేదల ఇండ్లను కక్ష్య పూరితంగా కూల్చడం ఎంతవరకు సబబని బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ప్రశ్నించారు. పీర్జాదిగూడ బీఆర్ఎస్పార్టీ కార్యాలయంలో నగర అధ్యక్షులు బండారి రవీందర్ ఆద్వర్యంలో కార్పొరేటర్లు, నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీర్జాదిగూడ పాలకవర్గం ఏర్పడి దాదాపు నాలుగున్నర సంవత్సరాలు గడుస్తుందని ఏనాడు సీలింగ్ భూమి అనని కార్పొరేటర్లు బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లగానే అన్ని మారుతాయా అని ప్రశ్నించారు.ఆ స్థల భూస్వామి,ప్లాట్లు చేసి అమ్మింది ఇద్దరు ఇప్పుడు కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నారని అమ్మిన వారే నేడు అది సీలింగ్ ల్యాండ్ అంటే దయ్యాలు వేదాలు వల్లించినట్లే అనిపిస్తుందన్నారు. కార్పొరేటర్ల మందరం కలిసిమెలిసి అందరి ఐక్యమత్యంతో పీర్జాదిగూడ నగరాన్ని రాష్ట్రంలోనే నంబర్ వన్ తీర్చిదిద్దిన మనం అడ్డదారిన మేయర్ పీఠం కోసం పావులు కదపడం మీకు తగునా అని అన్నారు.



మేయర్ కావాలని అమర్ సింగ్ పగటి కలలు కంటు డబ్బు ఉంటే ఎదైనా చేయవచ్చనే భావంతో ఉన్నాడని ఆయనకి కనీసం వాళ్ల డివిజన్ ప్రజలను గుర్తుపడుతాడా,మామ ఎత్తు జిత్తులతో మేయర్ కావచ్చనే ఊహాగానాలలో ఉన్నాడను తెలిపారు. వ్యక్తిగత తగాదాలు ఉంటె వ్యక్తిగతంగానేగా చూసుకోవాలి కానీ ప్రజల ఆస్తుల జోలికి పోవడం సిగ్గు చేటని ఇది రాజకీయ వ్యభిచారంతో సమానమన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని, వాళ్లకు కూల్చడమే తప్పా నిర్మించడం తెలియదని వాపోయారు. ఇప్పటికైనా భవిష్యత్తులో అందరం కలిసిమెలిసి పార్టీలకు అతీతంగా పీర్జాదిగూడ నగర ప్రజలకు మెరుగైన పాలన అందించే విదంగా ఉందామని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కౌడె పోచయ్య,హరిశంకర్ రెడ్డి,మదుసూదన్ రెడ్డి,అనంత రెడ్డి,బచ్చ రాజు,కొల్తూరి మహేష్, బీఆర్ఎస్ పార్టీ నగర ప్రదాన కార్యదర్శి రఘువర్దన్ రెడ్డి, లేతాకుల రఘుపతి రెడ్డి, మనో రంజన్ రెడ్డి, మహిళ అద్యక్షురాలు నిర్మల పాల్గొన్నారు.

# ఉనికిని కాపాడుకునేందుకే విలీన నాటకం

- కాంగ్రెస్ బిజెపి పార్టీ నాయకులు అభివృద్ధి చేయకుండా, విలీనంతో ప్రజలను మభ్యపెడుతున్నారు
- కంటోన్మెంట్ ప్రజలపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చిత్తశుద్ధి ఉంటే ప్రత్యేక బడ్జెట్ కేటాయించండి
- తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బోర్గి సంజీవ్

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 09:**

జెపి కాంగ్రెస్ పార్టీల నాయకులు వారి స్వార్థం కోసమే, కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసిలో విలీనం చేయాలని డిమాండ్ చేస్తూ, ప్రజలను మభ్యపెడుతూ నాటకాలడుతూన్నారని, తెలంగాణ ఉద్యమకారుల అభివృద్ధి సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బోర్గి సంజీవ్, బిజెపి నామినేటెడ్ సభ్యుడు రామకృష్ణ, ఎమ్మెల్యే శ్రీ గణేష్ పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం నాడు నియోజకవర్గం పికెట్ లోని మహానీయుల చౌరస్తాలో, బి.ఎం.పి పార్టీ సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఇన్ చార్జి ఉప్పలేటి రాజేందర్ తో కలిసి, బోర్గి సంజీవ్ మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు కంటోన్మెంట్ ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే, ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ప్రజల అభివృద్ధికి పాటుపడాలని ఆయన సూచించారు. కంటోన్మెంట్ లో ఎన్నో సమస్యలు ఉన్నాయని, కాంగ్రెస్, బిజెపి పార్టీల నాయకులు ఎలాంటి అభివృద్ధి చేపట్టడం లేదని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ 500 కోట్లు కేటాయించుకున్నట్లే, కంటోన్మెంట్ కూడా ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. రెండు పార్టీలు నాటకాలు వల్ల ప్రజలకు ఇబ్బందులు పడుతున్నారని ప్రజల సమస్యలు తీరేవరకు పోరాటం సాధిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ హైదరాబాద్ జిల్లా అధికార ప్రతినిధి రొట్టెల సునీల్ మాదిగ, సత్యనారాయణ మాదిగ, జోడి బ్రదర్స్, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.







# ఘనంగా శ్రీ నల్ల పోచమ్మ దేవాలయ 15వ వార్షికోత్సవం

- పార్టీలకు అతీతంగా హాజరై అమ్మవారి కళ్యాణం తిలకించిన నేతలు

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ జూలై 09:**

కంటోన్మెంట్ నియోజకవర్గం 1వ వార్డులోని బాపూజీ నగర్ లోని శ్రీ నల్ల పోచమ్మ దేవాలయం 15వ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మంగళవారం ఉదయం అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించిన అనంతరం ప్రత్యేక అభిషేకాలు అర్చనలు ఇతర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆలయ చైర్మన్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్, ఎమ్మెల్యే శ్రీ గణేష్ లు హాజరయ్యారు. పూజల అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నేతాజీ నగర్ లోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో అమ్మవారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల మంత్ర ఉత్సవాల మధ్య జరిగిన ఈ కళ్యాణానికి స్థానికంగా పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు. కళ్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆక్ఫార్డ్ పాఠశాల ప్రిన్సిపల్ రాజు చారి, నర్సింగరావు, అజిత్, కరణ్ సింగ్, రామారావు, కంపెల్లి శ్రీకాంత్, మారుతి గౌడ్, మోని, ప్రతాప్, శరత్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# ఏసీబీకి చిక్కిన అవినీతి తిమింగలం

- పట్టుబడ్డ కంచనపల్లి పంచాయతీ సెక్రెటరీ పగిడి శివాజీ

**రఘునాథపల్లి(నేటి ఫోకస్ న్యూస్)జూలై 09**

మండల కేంద్రంలో కంచనపల్లి పంచాయతీ సెక్రెటరీ పగిడి శివాజీ 20వేల రూపాయలు లంచం తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. వివరాలు పరిశీలిస్తే కంచన పల్లి గ్రామంలో పనులకు సంబంధించిన బిల్లుల విషయంలో కంచనపల్లి తాజా మాజీ సర్పంచ్ భర్త గవ్వాని నాగేశ్వరరావులు కార్యదర్శి నీ సంప్రదించగా 20వేలు రూపాయలు లంచం డిమాండ్ చేయడంతొ ఏసీబీ ని ఆశ్రయించిన బాధితులు.. ఏసీబీ రైడ్ చేసి లంచం తీసుకుంటూ ఉండగా పట్టుకోవడం జరిగింది.

